# ఘనంగా జన్ ఔషధి దివాస్ కార్యక్రమం



జనరిక్ మందులు వాడవలెను: డిఎంహెచ్ఓచిట్యాల మార్చ్ 07(వుదయం ప్రతినిధి): జనరిక్ మందులు వాడవల్సిందిగా సలహాలు సూచనలు చేసిన నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో జెన్ ఔషధీ దివాస్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనరిక్ మందులు 50 నుండి 80% డిస్కౌంట్ ఉంటుంది మాత్రలో మందు అదే ఉంటుంది కానీ మాత్ర తయారు చేసే కంపెనీలు వేరువేరు పేరు మీద తయారుచేసి 50 నుండి 80% అధికార రుసుము వసూలు చేస్తారు. కనుక అందరు జనరిక్ మందులను వాడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా వేణుగోపాల్ రెడ్డి, డిటిసిఓ డా కళ్యాణ్ చక్రవర్తి, దేవరకొండ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా రవి, డా వెంకటేశం, డా సత్య నరేష్,సూపర్వైజర్ వెంకటరమణమ్మ, ఏఎన్ఎంలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక గ్రామసభ



ముధోల్: 07మార్చ్(వుదయం ప్రతినిధి)మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రా మపంచాయతీ కార్యాలయంలో శుక్ర వారం మండల ప్రత్యేక అధికారి శివకు మార్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వ హించారు.రాబోయే వేసవి కాల దృశ్య గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య పై తలెత్తకుండా నాయకులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలో బోరు మోటర్లకు ఎప్పటికప్పుడు మరమత్తులను చేస్తున్నామ న్నారు.నీటి సమస్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. దింతో నాయ కులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు గ్రామంలో ఎక్కడేక్కడే నిలిచి పోయాయని పేర్కొన్నారు. నీటి సమ స్య కై ప్రత్యేక నిధులు కేటా యించాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ ఈవో అన్వర్ అలీ,మాజీ ఎం పీటీసీ దేవోజి భూమేష్,బీజేపీ మండ ల అధ్యక్షులు కొరి పోతన్న,నాయకు లు తాటివార్ రమేష్,అజీజ్, విశ్వంబ ర్,లవన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చిన్నారులు



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : మార్చి వుదయం ప్రతినిధి : ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఒక్కరోజు విద్యాబుద్ధులు నేర్పించిన కార్యక్రమం శుక్రవారం మాటూరులోని ప్రాథమిక పాఠశాలలో జరిగింది. చిన్నారులు ఉపాధ్యాయులుగా వేషధారణ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్గా హారిక , డీఈఓ గా ప్రజ్ఞత, హెచ్ఎం గా రిత్విక్, పి ఈ టి గా రిషిక్ వ్యవహరించగా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్ల రమేష్, ఉపాధ్యాయురాలు నీలిమ ఏ ఏ పి సి చైర్పర్సన్ సిహెచ్ రేణుక పాల్గొన్నారు.

## రాజపేటలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎసిపి బృందం.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 7 వుదయం ప్రతినిధి: రాజపేట మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ బృందం తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరుగుతున్న సందర్భంలో ఆయన తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ హరిప్రసాద్ బృందం కూడా పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పూర్తి వివరాలను చీప్ సూపర్డెంట్ వేణు ప్రసాద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.. ఏసీబీ వెంట రాజపేట ఎస్సై అనిల్ కుమార్ ఉన్నారు.

# మునుగోడుకు కృష్ణా జలాలు తేవడమే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

**బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి మునుగోడు మండలానికి కృష్ణాజిల్లాలు**
**కృష్ణ నీటిని చూసి ఆనందంలో కేరింతలు కొడుతున్న రైతన్నలు**
**మూసి జలాలు కావాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పలేదు**
**డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

నల్గొండ మార్చి 07, (వుదయం ప్రతినిధి) : కరువు బారిన పడుతున్న మునుగోడు నియోజకవర్గ భూములకు సాగునీరుగా కృష్ణా జలాలు తేవడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పని చేస్తున్నారని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి మునుగోడు మండలంలోని పలు గ్రామాలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత ఖర్చులతో కిలోమీటర్ కాలువను తవ్వి శుక్రవారం నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి కృష్ణా జలాలతో పాటు పాలాభిషేకం నిర్వహించారు. చిట్యాల మండలం నేరడ, ఎలికట్టే గ్రామాలలోని చెరువులకు కృష్ణ జలాలు వచ్చాయని అక్కడి నుంచి మునుగోడు మండలంలోని రత్తిపల్లి, పులిపలుపుల, గంగూరిగూడెం, కల్వలపల్లి గ్రామాలకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కాలువను



తవ్వించి నీటిని రప్పించాడన్నారు. ఏళ్ల తరబడి సాగునీరు లేక, ఫ్లోరిన్ నీటితో బాధపడుతున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కృష్ణా జలాలు రప్పించడమే శాశ్వత పరిష్కారమని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని రైతులంతా కృష్ణా నీటితో పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలన్నదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం అన్నారు. అందుకోసమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిత్యం కృషి చేస్తున్నట్లు వివరించారు. కృష్ణా జలాలు రావడంతో రైతులు హర్షం ప్రకటించారు. కలుషిత మూసి జలాలతో ప్రజలకు కష్టాలు కాలుష్యకారకమైన మూసి జలాలతో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, మునుగోడు మండలాలలోని కొన్ని గ్రామాలకు సాగునీరుగా తేవాలని కొందరు కాంగ్రెస్ నాయకులు కోరడం ఆశ్చర్యంగా ఉందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విషతుల్యమైన నీటిని ఈ ప్రాంతాలకు రప్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడూ కోరలేదు అన్నారు. కలుషిత మూసి నీటి వాడటం వల్ల ప్రజలు, పశువులు అనేక రోగాల బారిన పడతారని ఇప్పటికే ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు స్పష్టం చేశారని అన్నారు. అలాంటి కాలుష్య నీటిని తేవాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు చెప్పలేదని స్పష్టం చేశారు.

# ఓరుగల్లు మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం డాక్టర్ ప్రియ భారతి**

వరంగల్ వెస్ట్ మార్చ్ 07 (వుదయం విలేఖరి ) సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం అని డాక్టర్ ప్రియ భారతి అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓరుగల్లు మహిళా మండలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ప్రియ భారతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధి లో అతివల పాత్ర కీలకమని మహిళల ఆరోగ్యం ముఖ్యం అని తెలిపారు. మహిళలు నిత్యం కుటుంబ పనుల,ఉద్యోగ వ్యవహారాలలో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు తెలిపారు. అనంతరం ఓరుగల్లు మహిళా మండలి అధ్యక్షురాలు బోల్ల సుజాత ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ప్రియ



భారతి ని శాలువా,మొమెంటో తో సత్కరించారు. వరంగల్ కి విచ్చేసి ఎంతో మంది పేషెంట్లకు మేలు చేస్తున్నటువంటి ప్రియ భారతి ని పుష్పగుచ్చం తో అందరూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ట డయాగ్నస్టిక్ సెంటర్ సిబ్బంది,వెంకటేష్, లక్ష్మణ్, క్రాంతి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం: :బల్దియా కమిషనర్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు.**

వరంగల్ వెస్ట్ మార్చ్ 07 (వుదయం విలేఖరి ) సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ) వారి ఆధ్వర్యంలో హనుమకొండ లోని పాపడమ్స్ కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ

సమాజ అభివృద్ధి లో అతివల పాత్ర కీలకమని సామాజిక ఆర్థిక రాజకీయ లో మహిళల భాగస్వామ్యం పెరగాలని జీ డ బ్ల్యూ ఏం సి శానిటేషన్ విభాగం లో సగం వరకు పారిశుధ్య సిబ్బంది మహిళలే నని కష్టపడి పనిచేస్తూ నగరాన్ని శుభ్రం చేయడం లో ముఖ్య భూమిక పోషిస్తున్నారని బల్దియా తరపున మెప్మా కు చెందిన విభాగం లో సుమారు 1 లక్ష 15 వేల మంది మహిళలు ఎస్ హెచ్ జీ బృందాల్లో సభ్యులు గా ఉన్నారని వారికి ఆర్థిక పరిపుష్టి అందించడానికి ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి



కార్యక్రమం లో భాగం గా లోన్ లను అందించి ప్రోత్సాహం అందిస్తున్నామని బ్యాంకర్ లు ప్రస్తుతం లోన్ ల పరిమితి పెంచి అందజేయాలని కోరారు. ఇంతే కాకుండా నగరానికి సంబంధించి మంత్రి ఏం పి తో పాటు వరంగల్ హన్మకొండ జిల్లా ల కలెక్టర్లు కమిషనర్ గా తాను వివిధ విభాగాల్లో ఉన్నతాధికారులు గా మహిళలు వారి సేవలు అందిస్తున్నారని బల్దియా అడ్మినిస్ట్రేటివ్ విభాగం లో కూడా అనేక మంది మహిళలు విధులు నిర్వహిస్తున్నారని పెన్షన్ లకు సంబంధించి ఒంటరి మహిళా వితంతు వృద్ధాప్య పెన్షన్ ల అందజేతలో సమస్యలు లేకుండా చూడాలని బ్యాంకర్ లకు కమిషనర్ తెలిపారు.

అనంతరం జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి మన్సూర అసీబా ను కమిషనర్ బ్యాంకు ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ పలుగుల సత్యం ఏజిఎంలు మహేష్ శ్రీరామ్ ఆగ్రో ఇన్చార్జి జీవన్ కుమార్ ఎల్ డి ఎం రాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం**
**పోలీసు శాఖ తరుపున మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**

నల్గొండ మార్చి (వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆయన సతీమణి పూజ, మహిళా పోలీస్ అధికారుల తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో మహిళా అధికారులు కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ పురుషులతో సమానంగా విధులు నిర్వహిస్తున్ననందుకు ఎంతో




గర్వకారణం అన్నారు.పోలీస్ శాఖ తరుపున మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సబిత, మహిళా ఎస్ఐలు మమత, శ్రావణి, విజయబాయి,మరియు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# బీహార్ రాష్ట్రంలోని బుద్ధ గయలో గల బుద్ధ విహార్ పవిత్ర క్షేత్రాన్ని కాపాడండి.

**భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా**



నిర్మల్ మార్చ్ 7 ( వుదయం ప్రతినిధి శరత్ గైక్వాడ్ )శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొంతం మురలీధర్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతి కి
భగవాన్ గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన క్షేత్రం బుద్ధ గయను అపవిత్రం చేస్తున్నారని వినతి పత్రం అందజేశారు ముఖ్య అతిథిగా హాజరైన భంతేజి లు బుద్ధగోష్,
మరియు నాగవజ్ర మాట్లాడుతూ భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర క్షేత్రం బుద్ధ గయ ఆ పవిత్ర క్షేత్రాన్ని అపవిత్రం చేస్తూ బౌద్ధేతరులు ఆక్రమించి బుద్ధుని బోధనలు, బౌద్ధ ధమ్మానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తున్నందులకు నిరసనగా బుద్ధగయ లో దేశ విదేశ బౌద్ధ భిక్షువులు బౌద్ధులు అంబేద్కరీయులు నిరసన కార్యక్రమాలు
చేస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా పవిత్ర క్షేత్రాన్ని బౌద్ధులకు అప్పగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి భుజంగ రావ్ గైక్వాడ్,కోశాధికారి సేపురి సిద్దార్థ, బుద్ధవిహార్ కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకట స్వామి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, బొడ్డు లక్ష్మణ్, పాండు రంగజాదవ్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ చర్యలు: నగర మేయర్

**కమిషనర్తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష.**

వరంగల్ వెస్ట్ మార్చ్ 07 (వుదయం విలేఖరి ) వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా నీటి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో బల్దియా పరిధిలోని 66 డివిజన్లో మంచినీరు సరఫరాకు రూపొందించిన కార్యచరణ ప్రణాళికలపై సమీక్షించి పక్కా గా నిర్వహించుటకు మేయర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బల్దియా పరిధిలోని దాదాపు పది లక్షల జనాభా కు ధర్మసాగర్ సమ్మర్ స్టోరీ ట్యాంక్ నుండి ఫిల్టర్ బెడ్ ల ద్వారా మంచినీరు అందించనున్న నేపథ్యంలో ఇటీవల తాను ధర్మసాగర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను సందర్శించానని, వచ్చే మూడు మాసాలకు వరకు నగర ప్రజలకు సరిపడ నీరు అందుబాటులో ఉన్నాయని, ఇంజనీరింగ్ అధికారులు వాటర్ లెవెల్స్ ను నిత్యం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ ద్వారా ఇరిగేషన్ అధికారులకు లేఖ రాయాలన్నారు.

ఈ సందర్భంగా 66 డివిజన్లో మంచినీటి సక్రమ నిర్వహణకు రూపొందించిన అన్యువల్ మెయింటెనెన్స్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలను డివిజన్ల వారీగా మేయర్,



కమిషనర్ లు సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేస్తూ వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

మహా నగరం లోని దేశాయిపేట, కాకతీయ యూనివర్సిటీ, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ల లో ఉన్న మరమ్మత్తులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టాలని, అవసరమైన రసాయనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ నుండి 66 డివిజన్లో ఎద్దడి లేకుండా కచ్చితంగా మంచినీరు అందాలని ముఖ్యంగా స్లం ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నీటి సరఫరా జరగాలని, ఉన్న బోర్లను ఫ్లషింగ్ చేయడంతో పాటు నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా జరిగేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా గత వేసవిలో మాదిరిగా ముఖ్యమైన కూడళ్ళు, జనావాస ప్రదేశాల్లో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ చలివేంద్రాల నిర్వహణకు వ్యక్తిని నియమించాలన్నారు.ఈ సమీక్షలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈలు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, డి ఇ లు, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి రమేష్ ని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ మార్చి వుదయం ప్రతినిధి : మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఈనాడు విలేఖరి బొజ్జ రమేష్ తల్లి బొజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.
విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుక్రవారం రమేష్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. జర్నలిస్ట్ రమేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు బోట్ల నర్సింగరావు, కార్యదర్శి కొల్లూరు మల్లేష్, కోశాధికారి మమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల అవగాహన శిక్షణ కార్యక్రమం...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**








జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పైన అవగాహన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎంపీడీవో ఎంపీఓ సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆయా మండల వారిగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎన్ని దరఖాస్తులు చేశారు మండల వారిగా ఆరా తీశారు కచ్చితంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లే అవుట్ క్రమబద్ధీకరణ పైన పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు ఎల్ ఆర్ ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో ఎంపీవో లను ఆదేశించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల చేసుకుంటే 25శాతం తగ్గింపు వర్తిస్తుంది కావున దీనిని సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు అధికారులకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు ఈ నెల 31 వరకు చివరి రోజు కావున ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల చేపట్టాలన్నారు ఎల్1 ఎల్ 2 ఎల్ 3 రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు లే అవుట్ క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఎల్ ఆర్ ఎస్ రాయితీ ఇచ్చిందన్నారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఏమైనా సలహాలు ఇబ్బందులు ఉన్నా కాల్ సెంటర్లోని సంప్రదించాలని ప్రవేట్ బిల్డర్స్ తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత డిపిఓ మధన్ మోహన్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఎల్ఓసి మంజూరుకు కృషి...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


CHIEF MINISTER'S OFFICE

జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన ఏం శంకర్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2 లక్ష 50 వేల రూపాయలు మంజూరు చేయించారు అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# జన ఔషధి దినోత్సవం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) జన ఔషధ దినోత్సవాన్ని జిల్లా వైద్య అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్య అధికారులు ఆశా వర్కర్లు ఏఎన్ఎం తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆయా మండలాల వారిగా సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల ప్రస్తవల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ 100 శాతం చేయాలన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ సెకండ్ ఎ న్ సి సబ్ సెంటర్ లోనే అందించాలని డెలివరీ కి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు ప్రభుత్వ ఆస్పత్రులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయనే క్షేత్ర స్థాయిలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వైద్య అధికారులకు తెలిపారు నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ (ఎన్ సి డి) ఉన్న వారిని మార్చి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం మందులు అందించాలన్నారు టి బి పరీక్షలకు సంబంధించి ప్రణాళికను ప్రకారం చేసుకోవాలన్నారు రానున్న వేసవికాలం నేపథ్యంలో అన్ని సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల లో ఓఆర్ఎస్ ప్యాకెట్ ద్రావణాలు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పనులను ఇతర రతర పనులకు వెళ్లి వారికి ఉదయం పూట వెళ్లాలని అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు ఈసమావేశంలో డిఎంహెచ్ ప్రమోద్ డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం నగదు చోరీ...



కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని 33 వ వార్డు లో మైలార్ పంజయ్య ఇంటిలో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి సుమారు మూడున్నర తులాల బంగారం యాభై వేల రూపాయల నగదు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు గత పది రోజుల క్రితం తమ సమీప బంధువుల ఇంటికి తాళం వేసి వెళ్ళరా ఎవరూ లేని గుర్తించిన దొంగలు ఈ దొంగతనానికి పాల్పడినట్టు తెలుస్తోంది సంఘటన స్థలాన్ని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ 2 రామచంద్రం సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# సర్వరోగ నివారిణి స్వర్ణపాసన... స్వర్ణపాసనను సద్వినియోగం చేసుకోండి




కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లో స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల నిర్వహిస్తుంటారు ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జివింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 10 3 2025 సోమవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన వినియోగించుకోవడం వలన తరచూ జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంగా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

**షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది...**

**180 కోట్ల బ్యాంకు బకాయిలు కూడా చెల్లించడం జరిగింది...**

**ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ అరవింద్ తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించాలి...**

**దయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి షుగర్ ఫ్యాక్టరీ కోసం ధర్నాలు చేయడమేంటి...**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**




కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ నేతలు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్నామని బిజెపి నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు గతంలో పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపిస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు కూడా తెరిపించక పోగా కనీసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు కాబట్టి ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు షుగర్ ఫ్యాక్టరీ పై నిజమైన ప్రేమ ఉంటే పార్లమెంటు సభ్యులు ధర్మపురి ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో ఫ్యాక్టరీని తెరిపించి ప్రజలకు మేలు జరిపించాలని కోరారు అంతేకానీ లేనిపోని అపోహలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకూడదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ హితవు పలికారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం..

కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ విద్యుత్ వియోగదారులు తేదీ 8 3 2025 రెండవ శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున ఇట్టి అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు

# స్వచ్ఛమైన మంచి నీరును ప్రజల అందించాలి...

కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గత నాలుగు



రోజులుగా మంచినీళ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు మిషన్ భగీరథ నీళ్లు పశువులు గాని ఏ ఇతర జీవులు గాని తాగడానికి వీలు లేకుండా ఉన్నాయి అట్టి నీళ్లను ప్రజలకు అందిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ ప్రభుత్వం అధికారులు లింగకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్నారని కావున అధికారులు వెంటనే స్పందించి కోరుట్ల పట్టణంలోని రాగు నుండి నీటిని సరఫరా చేయాలని పట్టణ ప్రజల పక్షాన కోరుతున్నట్లు 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ కోరారు

# వెంకటేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు



కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు శుక్రవారం ఉదయం 10 గంటలకు దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి పర్యవేక్షణలో విప్పి లెక్కించగా 55 వేల 039 రూపాయల నగదు వచ్చినట్లు తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహ చారి దేవాలయ కమిటీ మాజీ సభ్యులు ఎతిరాజం నర్సయ్య శ్రీ లలితా సేవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు




కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ మండపంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా 1 లక్ష 72 వేల 090 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి తోపాటు ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ ఆలయ కమిటీ మాజీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ సిబ్బంది జి గంగాధర్ ఆర్ గంగాధర్ శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు



కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ మండపంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా 1 లక్ష 72 వేల 090 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి తోపాటు ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ ఆలయ కమిటీ మాజీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ సిబ్బంది జి గంగాధర్ ఆర్ గంగాధర్ శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు...




కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను వాసవి కళ్యాణ భవనంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లబ్ గవర్నర్ గట్టు రాణి విచ్చేశారు ముందుగా మహిళలు వాసవి అమ్మవారి పారాయణం చేపట్టారు అనంతరం క్లబ్ సభ్యులు మాట్లాడుతూ స్త్రీ మూర్తిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు స్త్రీ తల్లిగా లాలిస్తూ చెల్లిగా తోడుంటు భార్యగా భాగోగులు చూస్తూ సేవకురాలిగా పని చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుందని మహిళ గొప్పతనాన్ని చాటి చెప్పారు మన స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను పునః సమీక్షించి దేశం కోసం జ్వలించిన జ్వాలామణుల త్యాగాల గురించి తెలియజేశారు ఇంట్లో స్త్రీని ఎలా గౌరవిస్తారో బయట మహిళలను గౌరవించాలన్నారు అనంతరం ఆటలు పాటలు అంత్యాక్షరి క్విజ్ పోటీలు వన్ మినిట్ గేమ్ షో లను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు నీలి గాయత్రి కార్యదర్శి ముత్యపు మంజుల కోశాధికారి గుడిసె శివజ్యోతి ఉపాధ్యక్షురాలు మోటూరి అర్పణ మంచాల రాధ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నీలి లక్ష్మి జోనల్ చైర్మన్ శ్రీపతి వాణి క్లబ్ సభ్యులు వాసవి మహిళలు పాల్గొన్నారు

ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు...

# ప్రభుత్వ విప్ అడ్లూరి కి ధర్మపురి బ్రహ్మోత్సవానికి ఆహ్వానం



ధర్మపురి మార్చి 07(వుదయం విలేకరి):

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానంలో ఈ నెల10వ తేదీ నుండి 22 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరుతూ ఆలయ ఈఓ శ్రీనివాస్, అర్చకులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి శేషవస్త్రం,ప్రసాదాలను అంద జేశారు.వారి వెంట ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాసచా ర్యులు,ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల. శ్రీనివాసచార్యులు,వేద పండితులు బొజ్జా. రమేష్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీనివాస్ ఉన్నారు.

# కందుకూరులో సిసి రోడ్ల శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి/ వేంసూరు మార్చి 7 (వుదయం ప్రతినిధి)

నేడు ఉదయం 9:00 గంటలకు దిద్దుపూడి మరియు 9:30 నిమిషాలకు కందుకూరు గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన సీసీ రోడ్లలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ, మండల నాయకులు మరియు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ వేంసూర్ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి కోరారు

# ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు



మహిళా ఉద్యోగులను సన్మానించిన తపస్ ధర్మపురి, మార్చి 07(వుదయం విలేకరి): ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను తపస్ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు ఉండడం తో ముందస్తుగా బుగ్గారం మండలంలోని పలు పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయురాల్లను తపస్ బుగ్గారం మండల శాఖ అధ్వర్యంలో మహిళా ఉద్యోగులను ఎంఆర్సీ మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ బుగ్గారం మండలం తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సతీష్ ప్రకాష్ శ్రీధర్ సురేష్ శ్రీనివాస్ లచ్చన్న ప్రసాద్ అశోక్ కిషోర్ రఘునందన్ ప్రణీత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

